## అక్షర గళం దిన పత్రికకు విలేకరులు కావలెను

అక్షర గళాన్ని బలంగా వినిపిస్తూ..ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతూ, అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న **అక్షర గళం** తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వికారాబాద్ జిల్లాలు, మరియు నియోజకవర్గాలు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు.

**కావాల్సిన సెంటర్లు**

**షాద్ నగర్ నియోజకవర్గం**
షాద్ నగర్, కొత్తూరు, కేశంపేట్, కొందుర్గు, జిల్లేడు చౌదర్ గూడ, ఫరూక్ నగర్.

**కల్వకుర్తి నియోజకవర్గం**
ఆమనగల్లు, వెల్దండ, చారకొండ

**చేవెళ్ల నియోజకవర్గం**
చేవెళ్ల, శంకర్ పల్లి, షాబాద్, మొహినాబాద్

**ఇబ్రహీం పట్నం నియోజకవర్గం**
ఇబ్రహీం పట్నం, యాచారం, మంచాల, ఆదిభట్ల, తుర్కయంజాల్, రంగారెడ్డి కలెక్టరేట్

**మహేశ్వరం నియోజకవర్గం**
మహేశ్వరం, కందుకూరు, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జల్ పల్లి, బాలాపూర్, గడ్డి అన్నారం

9908293393





తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

బుధవారం, ఏప్రిల్ 23, 2025

హైదరాబాద్ రంగారెడ్డి - మేడ్చల్

పేజీలు 4




# అసౌకర్యాల నడుమ ఎక్సైజ్ కార్యాలయం

**23 ఏళ్లుగా సొంత భవనం లేక ఇబ్బందులు**

**ప్రతిపాదనలకే పరిమితమైన నూతన భవన నిర్మాణం**

**అమనగల్లు, ఏప్రిల్ 22 (అక్షర గళం)**

ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం అ సౌకర్యాల నడుమ కొనసాగుతోంది. సొంత భవనం లేని కార్యాలయాన్ని ప్రస్తుతం మండల పరిషత్ పాత అతిథి గృహంలో నిర్వహిస్తున్నారు. 23 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన కార్యాలయానికి సొంత భవన నిర్మాణం విషయంలో ఎవరూ చొరవ చూపడం లేదు. ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు కలిపి 2002లో ఆమనగల్లులో ఎక్సైజ్ శాఖ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. సొంత భవనం లేని కార్యాలయాన్ని పట్టణంలోని

(మిగతా 3వ పేజీలో)

### ప్రభుత్వానికి నివేదించాం




ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయానికి నూతన భవనం నిర్మాణం గురించి ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రస్తుతం భవనం లేని కారణంగా మండల పరిషత్ పాత అతిథి గృహంలో కార్యాలయం కొనసాగిస్తున్నాం. తహాసీల్దార్ కార్యాలయ సమీపంలో కేటాయించిన భూమిని స్వాధీనపరిచి భవన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని కలిసి అభ్యర్థించారు. ఉన్నతాధికారులకు ఈ విషయమై ప్రతిపాదనలు పంపాం.

**- బద్యనాథ్ చౌహాన్, ఎక్సైజ్ సీఐ, ఆమనగల్లు**

## అధికారులకు అందినంత ఇచ్చుకో.. అక్రమ షటర్లు నిర్మించుకో..



- దమ్మాయిగూడ మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టుతున్నా మున్సిపల్ కమీషనర్ ?
- దమ్మాయిగూడ మున్సిపల్ లో అక్రమ నిర్మాణాల జోరు.. గతంలో తూతూ మంత్రంగా కూల్చివేత
- నేడు యదేచ్ఛగా మున్సిపల్ అధికారుల అండదండలతో అక్రమ షటర్ల నిర్మాణాలు



## మిగిలిన చెరువులను సుందరీకరణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 22, (అక్షరగళం) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను సుందరీకరణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గంలోని చెరువులను అభివృద్ధి చేయాలని మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను ఆయనతో పాటు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో చెరువుల అభివృద్ధి

(మిగతా 3వ పేజీలో)

## భర్తను దారుణంగా హత్య చేసిన భార్య

**నిందితులు రిమాండ్ కు తరలింపు**

కూకట్ పల్లి, ఏప్రిల్ 22, (అక్షర గళం ) : కుటుంబ కలహాల కారణంగా తన భర్తను ఎలాగైన వదిలించుకోవాలని సుదీర్ఘంగా ప్రణాళిక వేసుకుని, హైదరాబాదుకు పిలిపించి తన చెల్లెలు, మరిది సహాయంతో నిద్రలో ఉన్న భర్తను

(మిగతా 2వ పేజీలో)



# మంత్రిని కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**అమనగల్లు, ఏప్రిల్ 22 (అక్షరగళం) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ను హైదరాబాదులోని గాంధీభవన్లో మంగళవారం రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, కల్వకుర్తి నియోజకవర్గ అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక సంఖ్యలో బీసీలకు సీట్లు కేటాయించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు మంత్రిని కోరారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలని తెలిపారు. సానుకూలంగా స్పందిస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించమన్నారు. తప్పకుండా వచ్చే స్థానిక ఎన్నికలలో బీసీలకు ఎక్కువ సీట్లు కేటాయి స్తామని, అదేవిధంగా యువకులకు కూడా ఎక్కువ అవకాశాలు కల్పిస్తామన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులందరూ ఐకమత్యంతో ప్రతి ఒక్కరు



కృషి చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో క్లీన్ స్వీప్ చేయాలని సూచించారు. కలిసిన వారిలో జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, శివ, ప్రసాద్ ఉన్నారు.

# విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయ బృందం కృషి

## దూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాచారి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 22, (అక్షరగళం) :** విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందని దూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మ చారి అన్నారు. మంగళవారం దూలపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో జరిగిన అన్ని కార్యక్రమాల కు చెందిన నివేదిక ను చదివి వినిపించారు. మా పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఈ పాఠశాల నుండి సుమారు 30 బ్యాచ్ ల విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసి వెళ్లారు. ప్రస్తుతం అ పూర్వ విద్యార్థులు అయిన శివకుమార్, పూజారి మహేష్ , నాగరాజు యాదవ్, మా పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటు అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ సరిత శివకుమార్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న అనేక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. పూజారి మహేష్, నాగరాజు యాదవ్, నాగరాజు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భర్తను దారుణంగా హత్య చేసిన భార్య

విద్యుత్ షాక్ ఇచ్చి, శరీరంపై శారీరక దాడి చేసి దారుణ హత్యకు వడికట్టింది. ఈ దారుణానికి పాల్పడిన నిందితులను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఈ సందర్భంగా కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు, సిఐ రాజశేఖర్ రెడ్డి తో కలిసి వివరాలను వెల్లడించారు. బోయిని సాయిలు ఆయన భార్య బోయిని కవిత ( 29) . గత కొంతకాలంగా ఇద్దరి మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. కవిత భర్త సాయిలు సంప్రదాయ ఆచారాలను గట్టిగా పాటించడం, కుటుంబ వ్యవహారాల్లో ఆమెను చిన్నచూపు చూడడం వల్ల విసిగి విడిగా జీవించసాగింది. అయితే అప్పుడప్పుడు పిల్లలను చూడడానికి ఊరికి వస్తుండే సమయంలో సాయిలు , అతని కుటుంబ సభ్యులు ఆమెను అవమానించేవారు. ఇటీవల సాయిలు తన కూతురి పెళ్లిని తన సోదరి కుమారుడితో చేయాలని నిర్ణయించడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీనిపై కవిత తీవ్ర అసంతృప్తితో ఇతడిని తప్పించాలన్న కక్షతో తన చెల్లెలు సాధుల జ్యోతి(27) , మరిది సాధుల మల్లేశ్(40), సహకారంతో హత్యకు కుట్ర పన్నింది. తన కుమార్తె పెళ్లి కోసం నగరంలో పని చేయాలనే నెపంతో కవిత భర్త సాయిలు ను హైదరాబాదుకు పిలిపించింది. అక్కడ మల్లేశ్, జ్యోతి నివసిస్తున్న ఇంటికి తీసుకెళ్లి మద్యం ఇచ్చి మత్తులో నిద్రపోయేలా చేసింది. అనంతరం విద్యుత్ షాక్ ద్వారా హత్యకు ప్రయత్నించారు. మల్లేశ్ సహాయంతో స్విచ్ బోర్డుకు ఒక ఎలక్ట్రిక్ వైరును జత చేసి, మరో వైర్తో కరెంట్ షాక్ ఇచ్చారు. కరెంట్ షాక్ ఇచ్చిన చనిపోకపోవడంతో వెంటనే కవిత అతని మెడపై ఒక చేయి, వృషణాల భాగాలపై మరో చేయి ఉంచి తీవ్ర ఒత్తిడి చేశారు.అదే సమయంలో జ్యోతి అతని కాళ్లపై నిలబడి గట్టిగా పట్టుకుంది. దీంతో సాయిలు శ్వాస ఆడక అక్కడికక్కడే మృతి చెందాడు.హత్య అనంతరం మృతదేహాన్ని ఒక నీలి బ్యాగులో ఉంచి ఆటోలో తరలించారు. దాన్ని జోగిపేట సమీపంలోని ఎర్ర పొలాల్లో దాచే




ప్రయత్నం చేశారు. కానీ ఈ వ్యవహారంపై అనుమానం వచ్చిన ఆటో డ్రైవర్, వారిని తీసుకెళ్లిన చోటే మళ్లీ వదిలి వెళ్లిపోయాడు. అనంతరం సాధుల మల్లేశ్ , సాధుల జ్యోతి లు మృతదేహాన్ని మరోసారి బైక్ ద్వారా నిర్మానుష ప్రాంతానికి తరలించి భూమిలో పాతిపెట్టారు. కేపీహెచ్బీ పోలీసులు కేసును విచారించి ఆధారాలు సేకరించారు. నిందితుల వద్ద నుంచి ఫోన్ కాల్ డేటా, ఆటో డ్రైవర్ స్టేట్మెంట్, మృతదేహాన్ని పాతిపెట్టిన ప్రాంతం ఆధారంగా ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. కవిత వద్ద నుంచి వివో , జ్యోతి నుంచి ఐకూ మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని నింధితులు బోయిని కవిత, సాధుల మల్లేశ్ , సాధుల జ్యోతిలను రిమాండ్ కు తరలించారు.ఈ కేసు చేదించిన కేపీహెచ్బీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఏసీపీ కే. శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో ఈ కేసును చేదించడంలో పోలీసులు విశేషంగా కృషి చేశారు. విచారణలో కీలకంగా పని చేసిన పోలీసు సిబ్బందిని ప్రోత్సాహకంగా సత్కరించనున్నట్టు అధికారికంగా ప్రకటించారు. అదేవిధంగా కీలకంగా వ్యవహరించి సమాచారం అందించిన ఆటో డ్రైవర్ ను పోలీసులు అభినందించి రివార్డ్ ప్రకటించారు



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలన

**ఆమనగల్లు, ఏప్రిల్ 22 (అక్షరగళం) :** ఆమనగల్లు మండలంలో మంగళవారం అధికారుల బృందం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఇండ్ల పరిశీలన కోసం అధికారులను నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి వెరిఫికేషన్ సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కుసుమా మాధురి చెప్పారు. అందులో భాగంగా చింతలపల్లిలో పర్యటించి ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించినట్లు ఆమె వివరించారు. కార్యక్రమంలో పర్య వేక్షణ అధికారి వినోద, కార్య దర్శి పవన్, లబ్దిదారులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలి

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి. నర్సింహారెడ్డి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 22, (అక్షర గళం) :** ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ కారులు జి. నర్సింహారెడ్డి పిలుపుని చ్చారు. మంగళవారం ఓ సమావే శంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అంగరంగవైభవంగా రజతోత్సవ సభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు.కేసీఆర్ను చూడాలని, ఆయన మాట వినాలను ఈ నెల 27 కోసం ప్రజలంతా ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని నంబర్ వన్గా తీర్చిదిద్దితే.. కాం గ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో దిగజార్చిందని విమర్శించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ నుంచి రజతోత్సవ సభకు ప్రజలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.



# ఎంపీ మల్లు రవిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ఆమనగల్లు, ఏప్రిల్ 22 (అక్షరగళం) :** నాగర్ కర్నూల్ పార్ల మెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిని మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న ప్రభుత్వ పథకాలు గురించి వారిని అడిగి తీసుకున్నారు. పలు సమస్యలపై ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిచ్య నాయక్, ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల రామకృష్ణ, ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మ నాయక్, మాజీ సర్పంచ్లు గుడ్ల శ్రీశైలం, శ్రీశైలం జగన్ తదితరులున్నారు.

## అధికారులకు అందినంత ఇచ్చుకో..

# అక్రమ షటర్లు నిర్మించుకో..

- దమ్మాయిగూడ మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టుతున్నా మున్సిపల్ కమీషనర్ ?
- దమ్మాయిగూడ మున్సిపల్ లో అక్రమ నిర్మాణాల జోరు.. గతంలో తూతూ మంత్రంగా కూల్చివేత
- నేడు యదేచ్ఛగా మున్సిపల్ అధికారుల అండదండలతో అక్రమ షటర్ల నిర్మాణాలు







**మేడ్చల్ ప్రతినిధి,ఏప్రిల్ 22, (అక్షరగళం) :** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో అధికారుల కనుసన్నల్లో అక్రమ షటర్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తూతూ మంత్రంగానే కూల్చివేత నోటీసులు జారీ చేస్తూ షటర్ల యజమానులకు వంత పాడుతూ వారి ద్వారా అందినకాడికి దండుకుంటూ మీ పనులు మీరు చేసుకోండి అనే రీతిలో షటర్ల కు అనుమతులు ఇస్తూ అక్రమ నిర్మాణాలను కొనసాగిస్తు పూర్తి చేసుకుంటున్న వైనం దమ్మాయిగూడ పట్టణ పరిధిలోని పరిపాటుగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు. వివరాల్లోకి వెళ్తే దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు కె.ఎస్.ఆర్ టౌన్ షిప్ లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ షటర్ల నిర్మాణం జరుగుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం శూన్యం. ఈ అక్రమ నిర్మాణదారుడి దుర్బుద్ధికి మున్సిపల్ పరిధిలోని అధికారులు వంత్తాసు పలుకుతున్నారా? అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అక్రమ షటర్ల నిర్మాణాల నుంచి అధికారులకు ఏమైనా ఆమ్యామ్యాలు ముట్టాయా...? అని స్థానిక ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇంతగా అక్రమ షటర్ల నిర్మాణాలు జరిగినా అధికారులు మాత్రం ఇటు వైపు కన్నెత్తైన చూడకపోవడం విడ్డూరం. ఎందుకంటే వాళ్లు ప్రభుత్వ అధికారులు కాబట్టి!? ఈ షటర్ల నిర్మాణాలు ఇలాగే కొనసాగితే ఇదే మునిసిపల్ పరిధిలో ఎన్నో అక్రమ షటర్ల నిర్మాణం జరుపుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా అధికారులు గండి కొట్టుతున్నారు.

ఇకనైనా మారకపోతే సదరు మునిసిపల్ అధికారుల పై, అక్రమ షటర్ల నిర్మాణ దారుని పై ఉన్నతాధికారుల వద్దకు తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





## డాక్టర్. బి ఆర్ అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ: నాగారం మాజీ చైర్మన్

**కీసర, ఏప్రిల్ 22,(అక్షర గళం) :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక సమానత్వానికి ప్రాణం అర్పించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా నాగారం బీజేపీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బీజేపీ నాయకులు నాగారం ఎస్సీ బస్తిలోని ఎర్ర వామన్ నివాసంలో సామూహిక భోజనాన్ని ఏర్పాటు చేసి, 'సహపంక్తి భోజనం' ద్వారా సామాజిక సమానత్వానికి మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నాగారం మున్సిపల్ మాజి చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజి చైర్మన్ మాట్లాడుతూ...డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని కల్పించేందుకు మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో మనమంతా భిన్నత్వంలో ఏకత్వ భావనతో జీవించాలని, సమాజంలోని అన్ని వర్గాల మధ్య సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. భారతదేశం అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరికి సమాన పాత్ర కలిగి ఉండాలని,మనమంతా కలిసి భోజనం చేస్తూ అంబేద్కర్ ఆలోచనలను అనుసరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం,మాజీ కౌన్సిలర్లు బుధవరం లక్ష్మి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్,మాజీ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్,నాయకులు రామక్కపేట రవీందర్ రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు,కర్ర వెంకటేశ్వరరావు, కౌకుట్ల రాహుల్ రెడ్డి, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, జూపల్లి నరేష్, భువనేశ్వరి మాధవరావు, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మారబోయిన రాజశేఖర్, షాజీ నాయర్, విజయలక్ష్మి , మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యాల నడుమ ఎక్సైజ్ కార్యాలయం

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఓ అద్దె భవనంలో దశాబ్దన్నర కాలం అ సౌకర్యాల నడుమ కొనసాగించారు. అద్దె సకాలంలో చెల్లించకపోవడం, ఏదైనా ప్రభుత్వ భవనంలోకి కార్యాలయాన్ని తరలించాలన్న ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఐదేళ్ల క్రితం మండల పరిషత్ పాత కార్యాలయ భవనంలోకి మార్చారు. రెండేళ్ల క్రితం ఆమనగల్లు పట్టణానికి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మంజూరైంది. దాంతో ఎక్సైజ్ కార్యాలయం నిర్వహిస్తున్న భవనం, మండల పరిషత్ పాత సమావేశ భవనాన్ని కోర్టుకు కేటాయించారు. మండల పరిషత్ ఆవరణలోని పాత అతిథి గృహంలోకి కార్యాలయాన్ని మార్చి కొనసాగిస్తున్నారు. రేకుల భవనంలో కార్యాలయ నిర్వహణతో ఇటు అధికారులు, అటు కార్యాలయానికి వచ్చిపోయే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయ ఆవరణలో పెద్దగా స్థలం కూడా లేకపోవడంతో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల పార్కింగ్ కు కూడా ఇబ్బందిగా మారింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయ సమీపంలోని ప్రభుత్వ భూమిలో ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి దశాబ్దం క్రితం 11 గుంటల భూమి కేటాయించారు. కాగా, నేటికి భవన నిర్మాణం దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టడం లేదు. భవన నిర్మాణం గూర్చి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి నివేదించినట్లు ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్ తెలిపారు. ఉన్నతాధికారులు, పాలక ప్రజాప్రతినిధులు స్పందించి నూతన భవన నిర్మాణానికి, ఖాళీగా ఉన్న అధికారులు, సిబ్బంది పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## మిగిలిన చెరువులను సుందరీకరణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి

ధ్యేయంగా పనిచేసే కొన్ని చెరువులను అభివృద్ధి చేశామన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో చెరువుల అభివృద్ధి చేసే సమయంలో పార్టీలకు అతీతంగా ఎవరైనా కబ్జాలకు పాల్పడినా వారిపైన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి 9 చెరువులు రెండు కుంటలు కాజ కుంట, హౌసింగ్ బోర్డు సంబంధించినటువంటి కుంటలను అభివృద్ధి చేయాలని అందులో ఐడీఎల్ చెరువు, బోయిన చెరువును, ములకత్వ చెరువు నల్ల చెరువులో కొంత భాగం సుందరీకరణం చేశామని వాటిపై కోర్టులో కేసులు ఉండటం వలన పూర్తిగా అభివృద్ధి జరగలేదని దానిపై కమిషనర్ న్యాయస్థానం ద్వారా వివరాలను సేకరించి నియోజకవర్గంలో మిగిలిన చెరువులను అభివృద్ధి చేయాలన్నారు. చెరువు పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి భూ యజమానులు కావచ్చు , కొనుగోలు చేసిన వారు కావచ్చు ఎవరైనా వారికి టీడీఆర్ నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. భూ యజమానులకు టిడిఆర్ ఇచ్చే సమయంలో వారి దగ్గర కొనుగోలుదారులు ఎవరో అమ్మిన వారెవరో నిజ నిజాలు తెలుసుకొని వారికి టిడిఆర్ ఇచ్చే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. చెరువులను అభివృద్ధి చేసే సమయంలో నల్లచెరువు ఐడియల్ చెరువు లాంటి వాటికి నాల డైవర్షన్ ఏర్పాటు చేసి అభివృద్ధి పనులు ఆలస్యం జరుగకుండా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే హైడ్రా కమిషనర్ రంగనాథుని కోరారు. అభివృద్ధిలో మాత్రం ఎక్కడ జాప్యం జరగకుండా పనులు చేయాలన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన అనంతరం హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూ యజమానులకు కొనుగోలుదారుల వివరాలను సేకరించి టిడిఆర్ ఇప్పించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. అదేవిధంగా అమృత నగర్ తాండవాసులు వర్షాలు వస్తే మునిగిపోయి డ్రైనేజ్ నీరు ఇండ్లల్లోకి వచ్చే ప్రాంతంలో ఉన్నటువంటి తాండావాసులకు ఇప్పటికే 70 మంది కుటుంబాలకు గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇప్పించమని పెండింగ్ లో ఉన్నటువంటి 60 మంది నిరుపేదలకు కైతలాపూర్ లోని డబల్ బెడ్ రూములు ఇప్పించి నిరుపేదల కుటుంబాల ఆరోగ్యాలను కాపాడే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కోరారు.

## కార్మికుల జీతాలు ఇవ్వని ఏజెన్సీ పై చర్యలు తప్పవు

### ::: మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి,ఏప్రిల్ 22(అక్షరగళం):** కల్వకుర్తి మున్సిపాలిటీలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు కార్మికులకు జీతాలు చెల్లించలేదని కార్మి కులు మంగళవారం పట్టణంలోని పాత గ్రామపంచాయతీ కార్యాల యం వద్ద ఆందోళన నిరసనను చేపట్టారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగు లకు కార్మికులకు ఆదిత్య ఎంటర్ప్రైజెస్ ఏజెన్సీ ద్వారా జీతాలు చెల్లిం చే పద్ధతి ఉండడంతో మార్చి నెల జీతాలు ఏజెన్సీ ద్వారా జమ చేయ వలసిన బాధ్యత ఉంటుంది. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఎక్క డా లేని ఏజెన్సీ పద్ధతి కల్వకుర్తి మున్సిపల్ కార్యాలయంలో ఉందని ప్రతి నెల ఆదిత్య ఏజెన్సీకి ఐదు శాతం కమిషన్ 1,30,000 ఇస్తు న్నారు. ప్రతినెల మొదటి వారంలో జీతాలు చెల్లించవలసి ఉన్నప్ప టికీ చెల్లించకపోవడంతో సమస్యలు తలెత్తాయి. ఏజెన్సీ నిబంధనల ప్రకారం మున్సిపల్ కార్యాలయం డబ్బులు ఆలస్యమైన సమయానికి డబ్బులు అందుకున్న 3నెలల వరకు జీతాలు ఇవ్వవలసిన బాధ్యత ఏజెన్సీకి ఉంటుంది. మార్చి నెల జీతాలు ఏజెన్సీ ద్వారా కార్మికులకు రావలసి ఉంది. ఈ ఆందోళన పట్ల కమిషనర్ మహమ్మద్ షేక్ స్పందించి ఆదిత్య ఏజెన్సీకి మొదటి వారంలోగా కార్యాలయం నుండి చెక్కును అందించామని వివరించారు. మున్సిపల్ కార్మికులకు ఈఎస్ఐ ఈపిఎఫ్ ఏజెన్సీ కట్టలేదని సరిగ్గా ఖాతాలో జమ కాలేదని కార్మికుల ఫిర్యాదు ఆదిత్య ఏజెన్సీ పై చర్యలు తీసుకుంటామని కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. జీతాల సమయానికి చెల్లించకుండా ఆలస్యం చేసిన ఏజెన్సీ యజమాన్యంపై కఠిన చర్యలు ఉంటాయని కమిషనర్ హెచ్చరించారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయంతో ఇంటర్లో ప్రతిభ చాటిన విద్యార్థి



**కల్వకుర్తి, ఏప్రిల్ 22(అక్షరగళం):** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయంతో చదువుకున్న మంగళవారం ఇంటర్ ఫలితాలలో 1000 మార్కులకు 973 సాధించిన తాండ్ర విద్యార్థి జయంతి సాగర్ ను పలువురు అభినందించారు. తన ఇంటర్ చదువుకు సహకరించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు జయంత్ సాగర్ కృతజ్ఞతలు తెలిపారు.

## బస్ భవన్ లో ఆశా కార్యకర్తలను సన్మానించిన ఆర్టిసి వైస్ చైర్మన్ ఎండి సజ్జనర్



**కల్వకుర్తి, ఏప్రిల్ 22(అక్షరగళం):** నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలంలో ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవనం చేసిన తల్లి బిడ్డలను క్షేమంగా కాపాడిన ఎల్లూరు పిహెచ్సి ఆశా కార్యకర్త కాంతమ్మను మంగళవారం ఆర్టీసీ బస్ భవన్ లో ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎండి సజ్జనర్ శాల్వాలతో ఘనంగా సన్మానించారు. మహబూబ్నగర్ రివిజన్ పరిధిలోని పనిచేస్తున్న ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ను ఈ సందర్భంగా అభినందించారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యం తోపాటు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ప్రసావం చేసేటప్పుడు ఎంతో కృషి చేస్తున్న ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ల కుటుంబాల భవిష్యత్తు తప్పక కాపాడుతుందని అభినందించారు.

# భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారులపై మరింత బాధ్యత



**మేడ్చల్ ప్రతినిధి, ఏప్రిల్ 22, (అక్షరగళం) :** భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ అధికారుల పై బాధ్యత మరింత పెరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. మంగళవారం శామీర్ పేట మండలంలోని తూంకుంట గ్రామంలో గల మొగుళ్ల వెంకట్రెడ్డి గార్డన్స్ లో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సుకు కలెక్టరు ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు ఎలాంటి నష్టం కాని కష్టం కాని కల్పించే దిశగా చర్యలు తీసుకోదని, భూభారతి చట్టం పై మీరు ఏలాంటి అపోహాలు పెట్టుకోవద్దని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం స్పష్టం చేసారు. భూభారతి పైరైతుల సందేహాలకు సమాధానమిస్తూ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు ఎలాంటి నష్టం కాని కష్టం కాని కల్పించే దిశగా చర్యలు తీసుకోదని, భూభారతి చట్టం పై మీరు ఏలాంటి అపోహాలు పెట్టుకోవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. రైతులు ప్రైవేటు సర్వేయనర్లను నియమించవద్దని తెలుపగా వారికి సమాధానమిస్తూ భూమి కొనుగోలు అమ్మకాలప్పుడు రిజిస్ట్రేషన్ సమయంలో లైసెన్స సర్వేయర్లతో భౌతిక సరిహద్దుతో చేయించిన ల్యాండ్ మ్యాపులను ప్రభుత్వ సర్వేయర్లు మళ్లీ వాలిడేట్ చేసిన తరువాతే మీకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో ల్యాండ్ మ్యాపులు వస్తాయని, దీని వల్ల ఎవరికి నష్టం జరగదని ఇంకా పకడ్బందీగా మీ భూసరిహద్దులు ఉంటాయని, అది కూడా రైతు ఒప్పుకుంటేనే భూ సర్వే చేస్తామని కలెక్టరు తెలిపారు. ధరణి వల్ల పిఒబి సమస్యలు చాలా ఉన్నాయని, భూభారతి చట్టంలో పిఓబి రద్దుచేసే అధికారం కల్పించడం జరిగిందన్నారు. ఈ భూభారతి చట్టంలో ప్రతి సంవత్సరం డిసంబర్ 31న ఆ సంవత్సరంలో జరిగిన మార్పులు, చేర్పులను ఆన్ లైన్ లో ప్రింట్ తీసి ప్రతి గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలో ప్రదర్శిస్తారని అందువల్ల మీకందరికి మీమీ భూముల రికార్డుల వివరాలు తప్పక తెలుస్తాయని కలెక్టరు వివరించారు. గ్రామ పంచాయతీ అధికారులను నియమించి ప్రతి గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఏవైనా భూ వివాదాలు, తగాదాలు ఉంటే వాటిని తహసీల్దార్ల దృష్టికి తీసుకువెళతారని కలెక్టరు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ. ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని, ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి వ్యవస్థను అమలు చేస్తున్నట్లు తెలిపారు. భూ భారతి 2025 చట్టంలో 23 సెక్షన్లు మరియు 18 నిబంధనలున్నాయని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు. ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టరు తెలిపారు. కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ 1989 ఆర్ఓ ఆర్ చట్టం లోని అంశాలు భూభారతి లోని అంశాలు కొంత వరకు సిమిలర్ గా ఉన్నాయని, అంతే కాకుండా రెవెన్యూ అధికారులకు ధరణీలో లేని అధికారాలు భూభారతిలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంథాలయ సంస్థ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది,రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర పొందాలి

### దళారులను ఎవరు నమ్మవద్దు..!

### పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి



కల్వకుర్తి, ఏప్రిల్ 22(అక్షరగళం): రైతులు దళారులను నమ్మవద్దని పండించిన పంటకు మద్దతు ధర పొందాలని పిఏసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం ఊరుకొండ మండల పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించిన రైతులు మద్దతు ధర 2,320రూ పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ సందర్భంగా ఊరుకొండ మండల కేంద్రంలో పిఏసిఎస్ గోదాం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లా సహకార శాఖ అధికారులు శ్రీనివాసులు ఊరుకొండ మండల వ్యవసాయ అధికారి ఏఓ దీప్తి పిఏసిఎస్ సీఈవో వెంకట్ రెడ్డి డైరెక్టర్లు వెంకటయ్య షరీఫ్ ఊరుకొండ పేట దేవాలయ చైర్మన్ నారెడ్డి సత్యం రెడ్డి కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# బాధితులకు ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కల్వకుర్తి,ఏప్రిల్ 22(అక్షరగళం):** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామానికి చెందిన ధనమ్మ గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని మంగళవారం బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా 5000/-రూ ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా తర్నికల్ గ్రామానికి చెందిన వర్కలి సాయిబాబు గత కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో బిఆర్ఎస్ నాయకులు 5000/-రూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రుక్కుద్దీన్, తాళ్ల సురేష్ గౌడ్, చంద్రయ్య, డివై గౌడ్, కృష్ణ, పరశురాములు, దేవయ్య, నరసింహ, విష్ణు, భీమయ్య గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

